# కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట, అక్టోబర్17 : ఏ మోహం పెట్టుకుని ఓట్లడుగుతారో కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆరె యాదగిరిగౌడ్, కోమటిరెడ్డి యువసేన జిల్లా అధ్యక్షుడు దార నవీన్‌నేత ఆధ్వర్యంలో 200 మంది, మల్లాపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పుచ్చుల రాజు, బరిగె సురేశ్, బావండ్ల రమేశ్ తోపాటు 100 మంది, గుండాల మండలం పాచిళ్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు సిరపురం సైదులు, మాజీ వార్డు సభ్యుడు పందుల వెంకటయ్య, బీజేపీ నాయకుడు నారగాని దయాకర్, కాంగ్రెస్ నాయకుడు సిరిపురం అఖిల్‌తోపాటు 150 మంది, వెల్మజాలకు చెందిన బీజేపీ నాయకుడు మేకల రమేశ్, వార్డు సభ్యుడు సంగి రాజేశ్, పాల సంఘం డైరెక్టర్ ఎనగందుల మల్లయ్యతోపాటు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీలపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. గతంలో ఏం చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని నమ్మాలో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోవడంతోపాటు రాష్ట్రం అంధకారంలో మగ్గడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదగిరిగుట్ట, గుండాల మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఖలీల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, మల్లాపురం గ్రామశాఖ అధ్యక్షుడు కర్రె బీరుమల్లయ్య, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, గుండాల మాజీ జడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి, మోత్కురు మార్కెట్ కమిటీ చైర్మన్ మూగల శ్రీనివాస్, పాచిల్ల సర్పంచ్ పందుల రేఖాయాదగిరి, అంబాల ఎంపీటీసీ పొన్నగాని మహేశ్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ పందుల ఎల్లయ్య, పాచిల్ల గ్రామశాఖ అధ్యక్షుడు ఎలగందుల స్వామి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ సంగి బాలకొమురయ్య పాల్గొన్నారు.


తుర్కపల్లి : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

రాజాపేట : మండలంలోని కొత్తజాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్‌సింగ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గంధమల్ల ఉప్పలయ్య, అల్దె బాలయ్య, గంగొళ్ల స్వామి, సుదగాని ఆంజనేయులుగౌడ్, ఠాకూర్ ధన్‌రాజ్‌సింగ్, ఠాకూర్ బాలాజీసింగ్, చెప్పాల కరుణాకర్, దాసరి విష్ణువర్ధన్‌రెడ్డి, అంకిరెడ్డి జహంగీర్, సుదగాని కరుణాకర్ ఉన్నారు.

### కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

తుర్కపల్లి : మోసపూరిత మాటలతో గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంతుల సతీశ్, కాంగ్రెస్ యూత్ నాయకులు బద్రి సంతోష్, నరేశ్, ఆరె కర్ణాకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సందెల్ల రమేశ్, కాంగ్రెస్ యూత్ నాయకులు సిద్దెంకి శ్రీకాంత్, ముదిరాజ్‌సంఘం అధ్యక్షులు లోకుల నర్సింహులు, మాజీ అధ్యక్షుడు అరె పెంటయ్య, మాజీ వార్డు సభ్యుడు లోకుల వర్ధయ్యతో పాటు దాదాపు 200 మంది బీఆర్ఎస్ యువజన నాయకుడు గట్టు తేజస్వీ నిఖిల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు గ్రామంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్, ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూసాని వెంకటేశ్, గూగులోతు మోతీరాం, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్ష, ఉపాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, నామసాని సత్యనారాయణ, ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాలిగాం కృష్ణ, నాయకులు సీస రాజు, శ్రీకాంత్, చంద్రమౌళి, హరినాయక్, బాలింగం, బాల్‌నర్సింహ, గణేశ్, ఆంజనేయులు, పనగట్ల లక్ష్మణ్, భానుప్రకాశ్, మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

తుర్కపల్లి : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాదాపూర్‌లో బతుకమ్మ ఆడారు. ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి మనది అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీలారవీందర్, మహిళలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**షాపు అమ్మబడును**
ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలవు.నల్లగొండ.9247272429
NLG-323440

**కావలెను**
I WIN TOOTH BRUSH కంపనీ సేల్స్ చేయడానికి సేల్స్ బాయ్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కావలెను. నెలకు 20 వేలు జీతం. ఆసక్తి గల అభ్యర్థులు, ఈ నెంబరు ను 9848812681 సంప్రదించగలరు.
.NLG-

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం–16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252-All

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో సకల జనులకు మేలు

- ఆ పార్టీ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్17 : సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో సకల జనులకు మేలు కలిగేలా ఉందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలకు దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందన్నారు. అర్హులైన పేదలందరికీ రూ.400లకే గ్యాస్ సిలిండర్, పేదలకు ఇండ్ల స్థలాలు, ఆసరా పింఛన్ల పెంపు, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు, రైతు బంధు పెంపు, సౌభాగ్యలక్ష్మి, కేసీఆర్ బీమా పథకాలు ప్రజలను ఆకర్షించేలా ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. సమావేశంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరె భిక్షపతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు బెజ్జంకి భిక్షం, బూడిద శేఖర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్ గౌడ్, కొరటికల్ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, ఆత్మకూరు(ఎం) గ్రామశాఖ సెక్రటరీ జనరల్ పాశం ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు సుంచు నాగరాజు, నాయకులు స్వామి, వెంకటేశ్, నవీన్, బీరయ్య పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

రాజాపేట, అక్టోబర్ 17: మండలంలోని జాల గ్రామానికి చెందిన బర్మ చిన్న చంద్రయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 'మేమున్నాం' ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు.

### నగదు పట్టివేత

రాజాపేట, అక్టోబర్ 17 : మండలంలోని నెమిలె క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరుకు చెందిన శరత్‌కుమార్ బైక్‌పై రాజాపేటకు వస్తుండగా పోలీసులు బైక్‌ను తనిఖీ చేయగా అతని వద్ద లభించిన నగదుకు సరైన పత్రాలు లేకపోవడంతో రూ.1,04,160 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్య

## బీఆర్ఎస్ కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలి

- ఆ పార్టీ మండలాధ్యక్షుడు యాదయ్య

మోటకొండూర్, అక్టోబర్ 17 : ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలంతా బాధ్యతగా పని చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, నార్ముల్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బురాన్, పార్టీ సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, నాయకులు గౌరయ్య, నర్సింహయాదవ్, శ్రీనివాస్, బీరయ్య పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం), అక్టోబర్17 : మండలంలోని పల్లెపహాడ్‌కు చెందిన ఓర్సు దుర్గమ్మకు రూ.60వేలు, కాలె వెంకటేశానికి రూ.12వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలె మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకర్, పెంటయ్య, పరశురాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాంప్రసాద్

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల్లో గుబులు

- సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రాంప్రసాద్

ఆలేరు రూరల్, అక్టోబర్17 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాల్లో గుబులు మొదలైందని సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు బక్క రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రాఘువాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బండ ఐలయ్య, ఉప్పలి అశోక్, ఎర్ర నరేశ్, ఉదయ్, నరసింహులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- ఆ పార్టీ మండలాధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి

రాజాపేట, అక్టోబర్ 17 : బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరులో మూడోసారి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.